# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.28.04.2021.**

## "కరోనా సోకిన వారికి ఉపయోగించే రెమిడిసివర్ ఇంజక్షన్లను పోలిన నకిలీ వాటిని విక్రయిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీస్ "

కరోనా సెకండ్ వేవ్ మహమ్మారి విస్తృతంగా సోకి ఎక్కువ మంది కరోనా బారిన పడి ఆక్సిజన్ అందక ప్రజలు తమ ప్రాణాలు పోగొట్టుకుంటున్న తరుణంలో ప్రజల ప్రాణాలను రక్షించే క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాట్లోకి తెచ్చిన రెమిడిసివర్ ఇంజక్షన్లను కొందరు వ్యక్తులు అదే తరహాను పోలిన నకిలీ రెమిడిసివర్‌లను మార్కెట్‌లో విక్రయిస్తున్నట్లు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారికి అందిన సమాచారం మేరకు విజయవాడ టాస్క్‌ఫోర్స్ వారి ఆధ్వర్యంలో విస్తృత దాడులు నిర్వహించడం జరిగింది. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ ఏ.డి.సి.పి. డా॥ శ్రీ కె.వి.శ్రీనివాసరావు గారు పర్యవేక్షణలో ఏ.సి.పి.లు శ్రీ జి.వి.రమణ మూర్తి, శ్రీ వి.ఎస్.ఎన్.వర్మ మరియు ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.కృష్ణమోహన్ మరియు వారి సిబ్బందితో ది.28.04.2021వ తేదీన ఉదయం సమయంలో భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సితారా సెంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులను మరియు నకిలీ రెమిడిసివర్ 4 ఇంజక్షన్‌లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**<u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు</u>** :

1) మంగళగిరికి చెందిన ఆత్మకూరి భాను ప్రతాప్

2) విద్యాధరపురానికి చెందిన పసుపులేటి వీరబాబు

**<u>అరెస్ట్ కావసిన నిందితుడు</u>** :

3) హైదరాబాద్‌కు చెందిన పవన్

విచారణలో.....మంగళగిరికి చెందిన ఆత్మకూరి భాను ప్రతాప్ మంగళగిరి ఎన్.ఆర్.ఐ. హాస్పిటల్‌లో డ్యూటీ డాక్టర్‌గా పనిచేయుచుండగా తనకు తెలిసిన హైదరాబాద్‌కు చెందిన పవన్ అనే వ్యక్తి ద్వారా రెమిడిసివర్ ఇంజక్షన్‌లను పోలిన నకిలీ 4 రెమిడిసివర్ ఇంజక్షన్‌లను రూ.52,000/-లకు కొనుగోలు చేసి వాటిని విజయవాడ, విద్యాధరపురానికి చెందిన పసుపులేటి వీరబాబు అనే మెడికల్ రిప్రజెంటేటివ్‌గా పని చేస్తున్న వ్యక్తికి అధిక ధరకు అనగ ఒక్కొక్కటి రూ.27,000/-కు 2 నకిలీ రెమిడిసవర్ ఇంజక్షన్‌లను అమ్మడం జరిగింది. వీరబాబు కొనుగోలు చేసి నకిలీ ఇంజక్షన్‌లను మార్కెట్‌లో ఒక్కొక్కటి రూ.36,000/-లు అధిక ధరకు అమ్మి లాభాన్ని పొందడానికి ప్రయత్నించడంతో, టాస్క్‌ఫోర్స్ పోలీస్‌కు వచ్చిన సమాచారం మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని సితారా సెంటర్ వద్ద ఆత్మకూరి భాను ప్రతాప్ మరియు పసుపులేటి వీర బాబులను అధుపులోకి తీసుకోవడం జరిగింది.

అనంతరం పటుబడిన నిందితులను తదుపరి దర్యాప్తు నిమిత్తం భవానీపురం పోలీస్ వారికి అప్పగించడం జరిగింది.

ఈ సందర్భంగా కోవిడ్ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించే రెమిడిసివర్ ఇంజక్షన్‌లను పోలిన నకిలీ రెమిడిసివర్ ఇంజక్షన్‌లను ఇక్రయించడానికి ప్రయత్నించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది, ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారి గురించి ఎలాంటి సమాచారం ఉన్న డయిల్ 100కు గాని, టాస్క్ ఫోర్స్ పోలీసు వారికి గాని, సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు గాని సమాచారం ఇచ్చిన ఎడలా వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు తెలిపారు.

-- xx --